# సంపాదకీయము - 20.4 - 141 L.E. (2013)

దీపావళియంటే అందరికీ సంబరమే. ప్రత్యేకంగా యోగము చేసేవరు శ్రీ కృష్ణ పరమాత్మ యనుగ్రహము కొరకు వేచియుంటారు. అంతర్జ్యోతి యనేది అంతరాళమున మిణుకు, మిణుకు మనే కాంతి కాదు. అది అమేయము, కృష్ణానుఖ్యమయిన కాంతి లేని కాంతి. గురుకృప లేనిదే జగస్సత్యము గోచరింపదు. ఈ కాంతి పలు వర్ణములలో మన ప్రగతి ననుసరించి స్వచ్ఛమయిన తెలుపు నుండి పసుపు, ఎరుపు, పచ్చ, ఊదారంగుల ద్వారా గోచరించి మన అంతరాళములో చెరుగని ముద్రవేసి మన జీవన విధానమునే మార్చి వేస్తున్నదని మనయనుభవము. ఎప్పుడైతే ఈ వర్ణక్రీడకు మనము యలవాటు పడుతామో సౌందర్య లహరిలో ఓలలాడడము మన సహజ స్థితి యవుతుంది. అట్టి దశలో ప్రతిరోజూ నిత్య చైతన్య దీపావళి.

దీపావళి శుభాకాంక్షలు.

కే.సి.నారాయణ.